710) లలిత

ప॥ ఆడుతా పాడుతా అట్టె ముద్దుగునుసుతా । వోడక నీదండ చేరి వున్నారమయ్యా ॥

చ॥ ఆస తల్లిదండ్రిమోము అట్టె చూచి శిశువులు । యే సుఖదుఃఖములు తామెరగనట్టు ।
వాసుల శ్రీపతి మిమ్ము పడి నాత్మ దలచుక । యాసుల పుణ్య పాపము లెరగమయ్యా ॥

చ॥ యేలినవారు వెట్టగా నేపున దొత్తులు బంట్లు । ఆలకించి పరులబోయడుగనట్టు ।
తాలిమి శ్రీపతి మీరు తగ మమ్ము రక్షించగా । యేలని యేమియు గోర నెరగమయ్యా ॥

చ॥ చేత జిక్కి నిధానము చేరి యింటగలవాడు । యేతుల గలిమిలేములు లెరుగనట్టు ।
ఆతుమలో శ్రీవేంకటాధిప నీవుండగాను । యాతల నేవెలుతులు నెరగమయ్యా ॥